రామాయణం

# రామో విగ్రహవాన్ ధర్మః



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# రామో విగ్రహవాన్ ధర్మః

రచన

డా॥ జి. ఎల్. ఎన్ శాస్త్రి M.Sc.,M.Phil.,Ph.D.
రిటైర్డ్ రీడర్ & భౌతిక శాస్త్ర విభాగాధ్యక్షులు,
టి.జె.పి.యస్. కళాశాల, గుంటూరు

జగద్గురు పీఠము - గుంటూరు శాఖ
(The World Teacher Trust-Guntur Branch)
GUNTUR - 522 002.
Phone : 233995

# విషయసూచిక


| | పుట సంఖ్య |
|---|---|
| కృతజ్ఞతలు | |
| ఈపుస్తక ప్రచురణ దాతల జననీజనకులు | |
| ప్రత్యేక కృతజ్ఞతలు | |
| అంకితం | |
| మనవి మాటలు | 1 |
| ప్రార్థన | 4 |
| భరత స్వామిగ పొంచ జన్యమును..... | 7 |
| నతులన్ జేయుచు మ్రొక్కెదన్... | 7 |
| సువిశాలోన్నత ఫాలునిన్.. | 8 |
| కౌసల్యా వదనారవింద సవిత్రున్... | 9 |
| శ్రీహరి మానవాకృతిని... | 9 |
| దానముచేత దీనులను.. | 10 |
| భరతుండెవ్వరి పాదుకల్.. | 11 |
| ఏ పాదమ్ము స్పృశింపగా... | 11 |
| గుహుడు, జటాయువున్, శబరి.. | 12 |
| పదిలము చేయబడ్డ ఘన భర్గుని చాపము... | 13 |
| నిను నే వీడియు నుండలేను... | 13 |

పోయిన తండ్రితో వరము పోయెను... 14

కాలము చేసె తండ్రి... 14

నీ బదులీ అరణ్యమున ... 16

శిశిర వినాశ వంశ సువిశేష... 16

రెక్కలు ముక్కలై చెదిరి... 17

ఎవ్వరి కోసమై శబరి... 18

నాతో సఖ్యము చేసి యుండినతరిన్... 19

నను ఈ చంపుట ధర్మమౌనె... 20

చాటుగ నిల్చి విల్లుగొని... 21

ఆ వాలిన్ వధియించి... 23

అన్నను వీడివచ్చె మరి అప్పుడు గాడు... 23

అన్నను చంపగోరు కపినా ప్తుని... 25

లంకన్నిచ్చితివా విభీషణునికిన్... 25

ధరపై కూలెను రావణుండు... 26

సీత పవిత్రశీలయని చిత్తమునందు... 28

యాగము భార్యలేక ఎవ్వరైనను... 29

తీయని గొంతుతో పసిడి తీగగ సాగెడి... 30

# కృతజ్ఞతలు

కవితా ధోరణి నాకు కలగడానికి కారకులైన మా నాన్నగారికి, జన్మనిచ్చిన అమ్మకు, సంస్కరించిన గురుదేవులు శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్యుల వారికి, ఈపుస్తకానికి 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్న పేరు పెట్టమని ప్రోత్సహించిన శ్రీ విశ్వయోగి విశ్వంజీ గారికి నా హృదయపూర్వక ప్రణామములు.

శుద్ధ లిఖిత ప్రతిని తయారు చేయడంలో శ్రీ ఎమ్. రామమూర్తి గారు సహకరించారు. 'వారి అక్షరాలు ముత్యాల్లాగా ఉంటాయి' అని అనడం కన్న 'ముత్యాలు వారి అక్షరాలలాగ ఉంటాయి' అని అనడం సబబు. రామమ్మూర్తిగారికి శ్రీ సీతారాములు అన్నివిధాలా అనుకూలించి, అనుగ్రహింతురు గాక!

ఈ పుస్తకంలో నేను వ్రాసిన పద్యాలన్నిటినీ చదివి- ఒక విజ్ఞాన శాస్త్రజ్ఞునికి ఇలాంటి కవిత్వం అబ్బడం అపురూపమేనని ప్రశంసిస్తూ, రెండు మూడుచోట్ల అవసరమైన మేరకు సవరించమని సలహా నిచ్చిన ఆత్మీయులు డా॥ మైలవరపు శ్రీనివాసరావుగారికి కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు. ప్రథమ ముద్రణకు ఆర్థిక సహాయం చేసిన శ్రీ భవిరిశెట్టి కృష్ణమూర్తిగారికి, ఈ ప్రచురణ పనిని తన పనిలాగా బాధ్యతపడిన యస్. హనుమాన్ ప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ ద్వితీయ ముద్రణకు ద్రవ్యసహాయం చేసిన చి॥ యస్. సుభాష్ చంద్ర, యస్. రవికిరణ్ సోదరులకు, ఈ పుస్తక ద్వితీయ ముద్రణ ప్రతిని డి. టి. పి., ఆఫ్‌సెట్ లో సుందరంగా ముద్రించి ఇచ్చిన చి॥ జె. సంజీవరావుకు శుభాశీస్సులు.

గుంటూరు — డా॥- జి. ఎల్. ఎన్. శాస్త్రి

30.12.98

# ప్రత్యేక కృతజ్ఞతలు

మాస్టర్ **E.K** గారిపై అమితమైన భక్తితో వారు ఏర్పరచిన మార్గదర్శక సూత్రాలను పాటిస్తూ, తమ ఇద్దరి పుత్రులను తీరుగా తీర్చిదిద్ది, ఇంజనీర్లుగా చదువు చెప్పించి పెద్దవారిని చేసి, జగద్గురు పీఠం – గుంటూరు శాఖ సభ్యులుగా – ఆ శాఖ నిర్వహించే కార్యక్రమాలకు, ప్రచురించే పుస్తకాలకు ఆఖరిక్షణం వరకు ద్రవ్య సహాయసహకారాలను అందించి, దేహ త్యాగం చేసిన పుణ్యదంపతి – " శ్రీ నారాయణ భట్ల శ్యామ సుందర్, శ్రీమతి సుశీల". ఈ జనని జనకుల స్మృతి చిహ్నంగా వారి పుత్రులు – నా మీద గల ప్రేమాభిమానాలతో – ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ పుణ్యదంపతికి, వీరి జ్యేష్ఠ పుత్రుడు చి॥ సుభాష్‌చంద్ర, అతని భార్య శ్రీదేవి, వీరి పిల్లలు చి॥ హరితేజ, చి॥ శివతేజలకు; ద్వితీయ పుత్రుడు చి॥ రవికిరణ్, అతని భార్య శ్రీలత, వీరి పుత్రుడు చి॥ అనిరుద్ధులకు – నా తరపున, మా సంస్థ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుతూ, వీరందరికీ సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని మాస్టరుగారిని, భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

డా॥- జి. ఎల్. ఎన్. శాస్త్రి

# అంకితం



శ్రీ రామచంద్ర చరణ కమలాలకు

అంజలిఘటిస్తూ -

**జి. ఎల్. ఎన్. శాస్త్రి.**

# మనవి మాటలు

శ్లో ॥ రామాయ రామ భద్రాయ రామ చంద్రాయ వేధసే।
రఘునాథాయ నాథాయ సీతయాః పతయే నమః ॥

ఏ గారడీలు, ఏ మహిమలూ లేకుండా, సంపూర్ణంగా మానవుడిగా దిగివచ్చిన అవతారం - శ్రీరామావతారం. అందుకే అన్ని అవతారాల కంటే రామావతారం మానవాళికంతకూ అత్యంత సన్నిహితం, అత్యంత ప్రియం. కేవలము ఆదర్శాలు, ఆశయాలు వల్లించడంతోనే సరిపెట్టకుండా, వాటిని ఆచరణ, అనుష్ఠాన రూపాలలో రాముడెలా చేశాడు, ఎలా అన్ని జాతులను సమానంగా ఆదరణతో చూచాడు-అన్న విషయం చెప్తుంది రామాయణం, అధికారంలో ఉన్నా, అవక్ర విక్రమ పరాక్రమ సంపన్నుడైనా, జ్ఞాన వృద్ధుడైనా-తోటి మానవులతో ఎలా మెలగాలి, ఎదురుపడితే ఎలా ముందే వారిని పలకరించాలి, పెద్దల యెడల ఎలా వినయంగా ఉండాలి అన్న విషయాలను రాముని ద్వారా రామాయణం చెప్తుంది.

"ప్రజలందఱూ కలిసి - 'మీరు మాకు నాయకుడుగా ఉండాలి' అని ప్రార్థిస్తే రాముడు నాయకుడయాడుగాని, 'మిమ్మల్ని నేను పరిపాలిస్తాను, మీ ఓట్లు నాకు ధర్మం చెయ్యండి బాబూ !' అని ముష్టి అడుక్కునేవాడుగా నాయకుడు కాలేదు రాముడు" - అని చెప్తుంది రామాయణం

ఒక భర్తకు ఒక భార్య అనే ఏకపత్నీ వ్రతాన్ని గూర్చి, ఒక భార్యకు ఒక భర్త అనే పాతివ్రత్యధర్మాన్ని గూర్చి, దాని అవసరాన్ని గూర్చి చెప్తుంది రామాయణం. ఈ విషయం అంత సదుపాయంగా

ఉండక నచ్చనటువంటివాళ్ళు, ఇదెక్కడి ధర్మం మా ఇంటా వంటా లేదు అనే వాళ్ళూ ఉండవచ్చు. రామాయణం చదువుతున్నంతసేపూ అది ఎంత కల్పవృక్షం లాంటిదైనా అలాంటివారి పాలిటికది విష వృక్షంలాగానే కనబడుతుంది. నిజమే మరి! పరీక్ష వ్రాసే గది- ఎంత విశాలంగా బల్లకి-బల్లకి, గోడకు-బల్లలకు దూరంగా, బెంచీపై ఇద్దరికంటే ఎక్కువలేకుండా, వెలుతురు ఉండి, సమస్త సదుపాయాల్తో ఉన్నా - కాపీ కొట్టుకునే మనస్తత్వం గల విద్యార్థి పాలిటికది ఎంత విషతుల్యమో, రామాయణం చెప్పిన విషయాలు నచ్చనివారి పాలిటికి ఆ రామాయణం కూడా అంత విషతుల్యమే! తిరునాళ్ళ వాతావరణం నచ్చినట్లు క్రమబద్ధమైన రాకపోకలు గల ప్రదేశం దొంగల కెంత అసౌకర్యమో, కల్పవృక్షం లాంటి రామాయణం గూడా సమాజంలో స్వేచ్ఛగా, విశృంఖలంగా, స్వైర విహారం చేద్దామనుకునే వారికి అంత అసౌకర్యాన్ని, నిరుత్సాహాన్ని కల్గిస్తుంది..

ఏది ఎట్లావున్నా ఒక్కటి మాత్రం నిజం. రామాయణం చదివినప్పుడు అది కల్ప వృక్షంలా కనబడితే, దాన్ని గూర్చి నలుగురికీ ఆ విధంగా తెలియ జేసిన వారూ నాలుగు రాళ్ళు సంపాదించు కున్నారు, రామాయణం వాళ్ళకి అన్నం పెట్టింది. లేదా, రామాయణం చదివినప్పుడు అది విష వృక్షంలా కన్పడితే ఆ విధంగా దాన్ని నలుగురికీ తెలియజేసినవారూ నాలుగు రాళ్ళు పోగు చేసుకున్నారు. అదే రామాయణం వాళ్ళకీ అన్నం పెట్టింది. రామాయణం లిఖించడం వలన, వినడం వలన, పఠించడం వలన గలిగే ఫలము ఇదన్నమాట!

ఏ ఏ సందర్భాలలో రాముడు ఏ విధంగా ప్రవర్తించినదీ, చేసినదీ

రామాయణంలో వాల్మీకి వ్రాశాడు. అలాగే మీరూ [illegible] ప్రవర్తించడం ఇష్టమైతే - ఆ ఇష్టమైన వాళ్ళే చదువుకోండి, కష్టమైతే ఊరుకోండి - అన్నదేసమాధానం. మఘలో పుట్టి పుబ్బలో మాడిపోయే నులిపురుగుల్లాంటి పుస్తకాలు కోకొల్లలు వివిధ సాహిత్య ప్రక్రియలలో వస్తున్నాయి. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం వ్రాసిన రామాయణం ఇప్పటికీ ఆరాధించబడి అమృతంలా ఆస్వాదింపబడుతోంది. ఇక ముందు కూడా దాని స్థానం చెక్కు చెదరనిదే ఇష్టపడని వాళ్ళు ఎంత వ్యెష్టపడినా! రాముడు ప్రవర్తించిన తీరును, చూపిన పరిష్కారాలను, ముందుగా ఛందోబద్ధ వృత్త పద్యంలోను, ఆ తర్వాత దానికి వివరణను సరళ వచనంలోను ఇవ్వడం ఈ పుస్తకంలో జరిగింది.

పద్యాలను చదవటం చేతకాని వారు, పద్యాలంటే అంతగా ఇష్టపడని వారు ఉంటే వాళ్లు పద్యాలు చదవకుండా సూటిగా వాటి క్రింద సరళ వచనంలో ఉన్న వివరణను చదువుకోవచ్చునని నా సలహా! సహృదయ పాఠకులు చదివి ఆనందింతురుగాక!

శ్రీముఖ మార్గశీర్ష బహుళ ఏకాదశి                ఇట్లు

8-1-1994                - **జి.ఎల్. ఎస్. శాస్త్రి.**

# ప్రార్థన

శా॥ "ఇంతీ! వింటివె? భూమి దున్నిన తరిన్ ఇంతుల్ వెసన్‌పుట్టుటల్?"
"వింతేమయ్యది? పాయసంబు కుడువన్ వింతైన వర్ణాలతో
సంతున్ జంటలరీతిగా కనెడు సంస్కారమ్ము మీర్వింటిరే?"
వంతుల్ పోయెడి రామ సీతల సుధావాక్కుల్ సిద్ధిచేకూర్చుగా

సీతారాములిద్దరూ ఏకాంతంగా ఉన్నారు. శ్రీరాముడికి ఒక సరసమైన ఆలోచన వచ్చింది. వెంటనే –

'సీతా! సీతా! ఒకసారిలా రా' అన్నాడు ఏదో అనుకొని సీత వెంటనే వచ్చి –

'ఏమిటండీ! అంత హడావిడిగా పిలిచారు, సంగతేమిటి?' అంది. ఏంలేదు! ఈసంగతి విన్నావా? అదేదో ఊళ్లోట భూమినిదున్నితే చాలు వెంటనే చక్కని ఆడపిల్లలు పుట్టుకొస్తున్నారట! చిత్రంగా లేదూ? అన్నాడు. అందుకు సీత –

"భూమిని దున్నితే పండి, పంట రావడం సహజమే గదండీ! అదేదో పెద్ద చిత్రంగా చెబుతారేమిటి? మీరే సంగతి విన్నారో లేదో? అదేదో ఊళ్లోట, పిల్లలు కలగని ఆడవాళ్లు పాయసం త్రాగి రంగు రంగుల మొగ పిల్లలను దొంతర్లు, దొంతర్లుగా కనేస్తున్నారట! పిల్లల్ని కనడానికి

సంస్కారాన్ని విన్నాంగాని, రంగు రంగుల పిల్లల్ని దొంతర్లు, దొంతర్లుగా కనడం విచిత్రంగాలేదూ!" ? అంది ('భూమి లోంచి పుట్టావు నువ్వు' అని సీతను రాముడంటే - మహా మీరు మాత్రం పాయసం త్రాగితే పుట్టలేదా ఏమిటి ? అని సీత అన్నదన్నమాట ! రాముడు, భరతుడు - నీలంగాను, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు ఎఱ్ఱగాను ఉంటారు. లక్ష్మణ, శత్రుఘ్నులు కవల పిల్లలు. కౌసల్య, కైకేయి, సుమిత్రలు పిల్లలు కలగకపోతే యజ్ఞ పాయసంత్రాగి ఈ నలుగురినీ వరున వరసగా కన్నారు. అందుకనే ఎక్కడా ఎరుగని నీలం రంగు, ఎఱ్ఱ రంగు పిల్లల్ని - జంటలుగా కనేస్తున్నారట ! అని వరాటకు వరాట అంటించింది సీత.)

"సూర్యకులదీపకుడైన శ్రీరామునికి, సౌశీల్య గుణ సంపన్నురాలైన సీతమ్మకు మధ్య జరిగిన ఈ మృదువైన సంభాషణ నాకు ఉత్తమ భావాలను అనుగ్రహించి, నా యీ పుస్తక రచనా ప్రయత్నాన్ని సఫలీకృతం చేసి, రక్షించుగాక !" అని ప్రార్థిస్తున్నాను.

# రామో విగ్రహవాన్ ధర్మః

మ ॥ భరత స్వామిగ పాంచజన్యమును, సర్పస్వామి సౌమిత్రిగా, 1
వర శత్రుఘ్నుడుగాగ చక్రమును, శ్రీ వైదేహిగా లక్ష్మియై,
ధరపై దుష్టుల జంపి శిష్ట జన బాధల్ దీర్చగా పూర్ణుడై
నర రూపమ్మున 'రాముడై' వెలయు శ్రీ నారాయణున్ గొల్చెదన్

భూమి మీద దుర్మార్గుల దుశ్చర్యలు పెరిగి పోయి, సజ్జనులకు ప్రాణసంకటంగా తయారైంది. ఈ దురాగతం చూడలేక, భూదేవి వైకుంఠ వాసుడైన శ్రీమన్నారాయణుణ్ణి ప్రార్థించింది. ఆ ప్రార్థనా ఫలితంగా శ్రీమన్నారాయణుడు ప్రసన్నుడై, తన చేతిలోని శంఖాన్ని భరతునిగాను, చక్రాన్ని శత్రుఘ్ననిగాను, తాను పవ్వళించిన ఆదిశేషుని లక్ష్మణునిగాను, శ్రీలక్ష్మి దేవిని సీతగాను ఏర్పరచుకొని భూమిపై శ్రీరామునిగా తాను అవతరణము చెంది దుర్మార్గులను సంహరించి, సన్మార్గులను సంరక్షించి, ధర్మాన్ని ఉద్ధరించాడు. శ్రీరాముని రూపంలో అవతరించిన అట్టి శ్రీమన్నారాయణుని సేవిస్తున్నాను.

మ ॥ నతులన్ జేయుచు మ్రొక్కెదన్ శుభకరజ్ఞాన ప్రకాశాన్వయున్, 2
పితృవాక్పాలనధీరునిన్, సదయ గంభీరాస్య సంశోభితున్,
స్మిత భాషిత్వసువర్తనున్, క్షితి సుతాసీతైక పత్నీవ్రతున్
మితభాషిత్వబుతవ్రతున్, సుగుణసమ్మిశ్రైక – సీతాపతిన్

శుభకరమైన జ్ఞానకిరణాల వెలుగులను ప్రపంచానికి ప్రసాదించే సూర్యుని వంశానికి చెందినవాడు శ్రీరాముడు. తండ్రిమాటను తు.చ. తప్పకుండా పాటించిన ధీరుడు. దాక్షిణ్యంతో కూడిన గంభీరమైన వదనంతో శోభిల్లేవాడు. నవ్వుతూ మాట్లాడే మంచి ప్రవర్తన గలిగినవాడు. భూజాత సీతనే భార్యగా కలిగిన ఏకపత్నీవ్రతుడు. అవసరమైన మేరకే మితంగా, హితంగా మాట్లాడే స్వభావం గలవాడు. ఇన్ని సద్గుణాలు కలిగిన శ్రీరామచంద్రమూర్తిని సేవిస్తున్నాను.

మ॥ సువిశాలోన్నత ఫాలువిన్, ప్రవిమలస్ఫూర్యాతార విందాక్షునిన్, 3
నవనీలారుణగండయుగ్మ ఋజుమానఘ్రాణ యుక్తాస్యునిన్,
జవసత్త్వక్రమ దీర్ఘబాహుయుత విస్తారోరు వక్షఃస్థలున్,
స్తవనీయాబ్జ పదద్వయున్ గొలుతు కౌసల్యాత్మజున్, రామునిన్

చక్కగా విశాలంగాను, ఎత్తుగాను ఉన్న నుదురుభాగం కలవాడు శ్రీరాముడు. నిర్మలమైన తామర పువ్వుల వరుసలాగా శోభిల్లే కన్నుల జంట కలవాడు. స్వచ్ఛమైన నీల వర్ణం పైన ఇంపుగా సొంపులొలికే కెంపురంగు కపోలాలను, సూటిగా వుండే ముక్కును కలిగి అత్యంత సుందరంగా వుండే కనుముక్కు తీరుగలిగిన వదనం గలిగినవాడు. బలపరాక్రమ శక్తి సంపన్నత గలిగిన పొడవైన బాహువులు, విశాలమైన ఎత్తైన వక్షస్థలం కలిగినవాడు. నిత్యము పూజింప దగిన-పద్మముల

సాక్షాత్ వైకుంఠ వాసుడైన శ్రీమన్నారాయణుడే మానవ రూపంలో భూమికి అవతరించిన వాడు శ్రీరాముడు. శ్రీలలితా దేవి యొక్క పురుష రూపమే శ్రీరాముడు. జగత్తులో దుర్మార్గంగా ప్రవర్తించు దుర్జనులను సంహరించి, సన్మార్గంగా ప్రవర్తించే సజ్జనులను సంరక్షించడం కోసం భూమికి అవతరించిన జగత్పతి, ఆపద్బాంధవుడు, హనుమంతుడు మొదలైన ఉత్తమ భక్తుల హృదయాలలో నిరంతరం ఉండేవాడు. మగవారు కూడా మోహపడే టంత అందమైన రూపం గలిగి, మోక్షాన్ని గూడా ప్రసాదించేవాడు. అట్టి శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

ఉ॥ *దానముచేత దీనులను, ధైర్యగుణంబులచేత వైరులన్,* 6
*జ్ఞానముచేత విజ్ఞులను, జ్ఞప్తిగుణంబున మిత్రులందరిన్,*
*జ్ఞాన వశిష్ఠ కౌశికుల 'ఆక్కని శిష్యరికమ్ముచే, సుధా*
*సూనృత వాక్కుతో భువన శోభల' గెల్చిన రాము గొల్చెదన్*

దీన జనులను తన దాన బుద్ధితో జయించాడు శ్రీరాముడు. అంతే కాదు తన ధైర్యసాహస గుణాలతో శత్రువులను, బుద్ధిబలంతో పండితులను, కృతజ్ఞతాభావంతో స్నేహితులను, చక్కని శుశ్రూషతో జ్ఞానులైన వశిష్ఠ, విశ్వామిత్రులను, అమృతతుల్యమైన సత్యవచనాలతో లోకాలను జయించిన వాడు. ఆ విధంగా లోకాలను, లోకులను గూడా జయించిన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

మ ॥ భరతుండెవ్వరి పాదుకల్ శిరముపై భక్తిన్‌గొనెన్ పూజకై, 7
అరి పక్ష ప్రభు సోదరుండెవరి పాదాబ్జమ్ములన్ మ్రొక్కెనో,
ధరణీ పుత్రిక డెందమందెవరి పాద ద్వంద్వమున్ గొల్చెనో
అరవిందాననుడట్టి రాఘవుని పాదాబ్జమ్ములన్ మ్రొక్కెదన్

నిత్యదేవతారాధనకు, రాజ్య పరిపాలనకు గూడా భరతుడు శ్రీరాముని పాదుకలను తన నెత్తి మీద పెట్టుకొని అత్యంత భక్తి భావంతో తీసుకువచ్చి సింహాసనం పై ఉంచి పూజించాడు. శత్రు పక్ష నాయకుడైన రావణాసురుని తమ్ముడైన విభీషణుడు సైతం శ్రీరాముని చరణాలకే శరణాగతుడైనాడు. భూజాత సీతగూడా తన హృదయంలో శ్రీరాముని పాదాలనే సేవించింది. చక్కగా వికసించిన పద్మము వంటి ముఖము గలిగిన అట్టి శ్రీరాముని పాదారవిందాలనే సేవిస్తున్నాను.

శా ॥ ఏ పాదమ్ము స్పృశింపగా నచల సాధ్వీరూపమున్ బొందెనో, 8
ఏ పాదాబ్జము పట్టుచున్ కడుగముక్తిన్ గల్గె నా బోయకున్,
ఏ పాదమ్మది తాక భద్రగిరి యయ్యెన్ పుణ్యతీర్థమ్ముగా,
ఆ పాదమ్ముల నెల్లవేళలను నే నర్చింతు దైవమ్ముగా

అచేతనంగా శిలలాగా పడియున్న అహల్యకు శ్రీరాముని పాదం తగలగానే చైతన్యం కలిగి, పరమ సాధ్వీరూపం తిరిగి వచ్చింది.

శ్రీరాముని పాదాలను తన ఒడిలో పెట్టుకొని నీళ్ళతో కడిగినపుడు గుహునికి మోక్షం ప్రసాదింప బడింది. శ్రీరాముని పాద స్పర్శకు భద్రగిరి 'భద్రాచలం' అనేగొప్ప పుణ్యక్షేత్రంలాగా విరాజిల్లుతోంది. అటువంటి మహిమాన్వితమైన శ్రీరాముని పాదారవిందాలనే నిత్యమూ నేను సేవిస్తున్నాను.

చం ॥ *గుహుడు, జటాయువున్, శబరి, కోతుల జాతులు, జాంబవంతుడున్*
*మహిమలు గల్గినట్టి మునిమాన్యులు జ్ఞాన వశిష్ఠ కౌశికుల్,*
*సహచరులైన బ్రాహ్మణుల సంతతిపై సమబుద్ధి తోడనే*
*బహువిధ సఖ్యముల్ సలిపి పాలన జేసిన రాము గొల్చెదన్* 9

"అంటరానితనం నేరం, అస్పృశ్యతను నివారించాలి, మానవులందరూ ఒక్కటే ! సర్వ జీవకోటి యందు గూడా పరబ్రహ్మనే చూడాలి". ఇటువంటి పడిగట్టు పదాలనువల్లించడం, వాటిని ముద్రించి, గోడలపై అంటించి వాటిని ఆదర్శాలుగా చెప్పుకోవడం కాకుండా - శ్రీరాముడు పక్షి జాతికి చెందిన జటాయువుకు ఉత్తరక్రియలు కూడా చేశాడు. బోయవాడైన గుహునితో సఖ్యం చేశాడు. ఆటవిక స్త్రీ అయిన శబరి ముందే రుచి చూసి పెట్టిన పళ్ళను తిని ఆమెకు తృప్తిని కలుగజేశాడు. అటు కోతులతోను, కొండముచ్చులతోను, ఎలుగుబంట్ల జాతికి చెందిన జాంబవంతుడు లాంటి వారితోను సఖ్యం చేశాడు. ఇంకా జ్ఞానవంతులైన వశిష్ఠ,

విశ్వామిత్రులతోను, తన ఈడు వారైన బ్రాహ్మణ సంతతితోను గూడా ఒకే రకంగా సమతా భావంతో, మమతానురాగాలతో సంచరించి, ఆచరణాత్మకంగా జీవితాన్ని గడిపి చూపించాడు. అట్టి శ్రీరాముణ్ణి నేను సేవిస్తున్నాను.

చం ॥ పదిలము చేయబడ్డ ఘన భర్గుని చాపము నెత్తగల్గిరే 10
ముదిరన మీసముల్ మరియు మోటగు బాహుబలప్రబుద్ధులున్?
చిదిమిన పాలుగారు కడుచిన్న వయస్సున నట్టి చాపమున్
చెదరగ రెండు ముక్కలుగ చేసిన రాముని గొల్తునెప్పుడున్

జనక మహారాజు చేత జాగ్రత్తగా ఉంచబడిన శివధనుస్సును - ముదిరి పోయిన మీసాలు, మెలికలు తిరిగి మోటైన కండరాల బాహుబలం గల పెద్ద పెద్ద రాజులు, మహారాజులు ఎందరో కనీసం పైకి ఎత్తను గూడా ఎత్తలేక పోయారు. కాని, బుగ్గలు చిదిమితే పాలుగారే చిన్న వయస్సులో ఉన్నప్పుడే ఆ శివధనుస్సును ఎత్తడమే కాకుండా మధ్యకు రెండు ముక్కలుగా గూడా చేసిన శ్రీరాముణ్ణి నేను సేవిస్తున్నాను.

మ ॥ "నిను నే వీడియు నుండలేను కనుకన్ నీ వెంట నేవత్తుగా" 11
అనుచున్ కోరెడి తల్లిజూచి "జననీ! ఆ ప్రేమ నాకుండదా?"
'తన భర్తన్ సతి వీడరాదెపుడ' నే ధర్మంబు పాటించుటే
మన కర్తవ్యము నంచు దెల్పు రఘురామస్వామి నే గొల్చెదన్

కైకేయి కోరిన వరాన్ని అనుసరించి శ్రీరాముడు అయోధ్యను విడిచి అరణ్యానికి బయలుదేరబోతూ - తల్లి అయిన కౌసల్య ఆశీస్సులు పొందటానికి ఆమె దగ్గరకు వచ్చాడు. ఆమె ఆ బాధను తట్టుకోలేక పోయింది. కొడుకును విడిచి వుండలేనంది. శ్రీరామునితో పాటు తానూ అరణ్యానికి వస్తానంది. అప్పుడు శ్రీరాముడు తల్లిని ఓదార్చి, " అమ్మా! నిన్ను విడిచి మాత్రం నేనుండగలనా ! కాని, మన ధర్మం ఏం చెబుతోంది? 'భార్య ఎప్పుడూ భర్తతోనే ఉండాలి' అనిగదా ! ఆ ధర్మాన్నే పాటించాలి నువ్వు. ఎవరైనా ధర్మానికి బద్ధులమే!" అని కౌసల్యను నెపంగా పెట్టుకుని మనందరికి కర్తవ్యాన్ని, ధర్మాన్ని తెల్పిన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

ఉ॥ "పోయిన తండ్రితో వరముపోయెను కావున నీ వయోధ్యకున్" 12
హాయిగ వచ్చి వారసునిగా పరిపాలన చేయవచ్చులే!"
"పోయిన తండ్రితో ఋణము పోవుచు సంపద నిల్చియుండునా ?
తీయని మాటలేల ?" యని తీర్పును చెప్పిన రాము గొల్చెదన్

ఉ॥ "కాలముచేసె తండ్రి-మరి కాలము చెల్లెను వాని మాటకున్ 12
చాలు అరణ్యవాసమును, చక్కగ వచ్చి నయోధ్య నేలుమా !"
"ఏలెడి వారసత్వమిక నే విధి నిల్చును తండ్రిబోవ, జా
బాలి ! వచింపుమా" అనుచు వాడిగ చెప్పిన రాము గొల్చెదన్

కైకేయి కోరిన వరాన్ని అనుసరించి శ్రీరాముడు అరణ్యాలకు వెళ్తాడు. భరతునికి తల్లి చేసిన పని నచ్చలేదు. రాముణ్ణి అయోధ్యకు తీసుకురావాలని అరణ్యానికి బయలుదేరుతాడు. భరతునితో అందరూ బయలు దేరుతారు. వారిలో 'జాబాలి' అన్న పేరుగల మునిగూడా ఉంటాడు. శ్రీరాముడు అయోధ్యకు రావడం తప్పుగాదు అని నచ్చచెప్పె ప్రయత్నం లో జాబాలి -

"తండ్రిమాట పాటించి అరణ్యానికి వచ్చావు, బాగానే ఉంది. ఇప్పుడు ఆ తండ్రి చనిపోయాడు. ఆయన మాట ఆయనతోనే పోయింది. దానిని ఇంక పాటించనవసరము లేదు. నువ్వు వారసుడివి, కాబట్టి ఇప్పుడు అయోధ్యకు వచ్చి పాలించు" అనే హేతువాదంతో నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తాడు. అందుకు జాబాలి వంక కోపంగా చూస్తూ "నువ్వు చెప్పిన దాని ప్రకారం పోయిన తండ్రి మాట, తండ్రితోపాటే పోతే, తండ్రీ కొడుకుల సంబంధము గూడా పోయి, తండ్రికి కొడుకుగా వారసత్వం గూడా - పోయిన తండ్రితో పాటే పోతుందిగా ? అలాంటప్పుడు నేను అయోధ్యకు రాజు నెలా అవుతాను నువ్వే చెప్పు జాబాలీ!" అని హేతువాదానికి స్వస్తి చెప్పాడు శ్రీరాముడు. ఇలా-"తండ్రిపోతే ఆయన ఆస్తికి మాత్రమే కాదు ఆయన చేసిన అప్పులకు గూడా కొడుకు వారసుడు అవుతాడు అని గుర్తుంచుకోవాలి" అనే ధర్మాన్ని మనకు తెలియ జేసిన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

ఉ॥ నీ బదులీ అరణ్యమున నేను వసింతును, నీవు రాజ్యమున్ 13
నా బదులేలుకొమ్మనుచు నమ్రత జెప్పిన భ్రాత జూచుచున్
నీ బదులేను, నా బదులు నీవను మాటలు తండ్రి మాటనే
గూబలగొట్టవా ? అనిన కోసలనాథుని రాము గొల్చెదన్

శ్రీరాముడు అరణ్యవాసం చేసి తీరాల్సిందేనని తను పట్టిన పట్టు వీడ కుండా ఉన్నప్పుడు భరతుడు చివరి ప్రయత్నంగా "అన్నా! అరణ్యవాసం జరగాల్సిందే, సరే నీ బదులుగా నేను అరణ్యవాసం చేస్తాను, నువ్వు అయోధ్యకు వెళ్ళి, నా బదులు రాజ్యాన్ని పాలించు" అని ఎంతో భక్తితో వినయంగా కోరతాడు. అప్పుడు భరతుణ్ణి చూసి "నాయనా భరతా ! 'నీ బదులుగా నేను, నా బదులు నీవు' ఇలాంటి మాటలేమిటయ్యా ? అలా చేస్తే నాన్నగారు చెప్పినది చెప్పినట్లు చేసినట్లు అవుతుందా ? ఆయన మాట తు.చ. తప్పకుండా పాటించే తనయులమే మనమైతే ఈ పదునాలుగేళ్ళు నువ్వు అయోధ్యను పాలించాలి, నేను అరణ్యంలో వుండాల్సిందే ! లేకపోతే నాన్నగారి మాటను అగౌరపరచినట్లే" - అన్న శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

చం॥ శిశిర వినాశ వంశ సువిశేష యశస్సుకు తగ్గ రీతిగా 14
త్రిశిర ఖరాది రాక్షస తతిన్ పదునాలుగువేల శత్రులన్
నిశిత శరాస్త్ర శస్త్ర బల నీరధిలోపల ముంచినట్టి శ్రీ
దశరథరామునిన్ గొలుతు ధైర్య బలంబులు ప్రస్తుతించుచున్

మంచు పొరలు వెలుగును మరుగు పరుస్తాయి. మంచు పొరలు ఎంతదట్టంగా వున్నా - సూర్యుని కిరణాలు వాటిని ఛేదించి రూపుమాపగలవు. అంతటి శక్తి సూర్యకిరణాలకు ఉంది. అటువంటి సూర్యునివంశ ప్రతిష్ఠకు, కీర్తికి - తగిన రీతితో శ్రీరాముడు యుద్ధం చేస్తాడు. శూర్పణఖ మాట విని త్రిశిరుడు, ఖరుడు, దూషణుడు మొదలైన పదునాలుగు వేల మంది రాక్షసులు ఒక్కుమ్మడిగా యుద్ధానికి వస్తే - వాళ్ళందరికీ ఎదురుగా ఒక్కడూ నిలబడి, నిశ్శేషంగా తన నిశితమైన శస్త్రాలతోను, మహిమాన్వితమైన అస్త్రాలతోను మట్టు పెడతాడు. అంతటి ధైర్య, బల సంపన్నుడైన, దశరథపుత్రుడైన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

*ఉ॥ రెక్కలు ముక్కలై చెదిరి, రేగిన రక్తపు తూట్ల డొక్కతో* **15**
*స్రుక్కు జటాయు రూపమును చూచి, ద్రవించి, వెంటనే -*
*తక్కువజాతి వాడనక, తండ్రికి చేయని ఉత్తర క్రియల్*
*చక్కన జేసి, యాతనికి సద్గతినిచ్చిన రాముగొల్చెదన్*

రావణాసురుడు సీతను రథం మీద ఎత్తుకొని పోతుండగా జటాయువు చూస్తాడు. దశరథుని స్నేహితుడు, సూర్యవంశము అంటే అపారమైన గౌరవము గలవాడు అయిన జటాయువుకు - సూర్యవంశపు కోడలుఅయిన సీత యొక్క దైన్య స్థితిని చూడగానే హృదయం ద్రవించిపోతుంది. రావణుని ముందు తాను ఏ విధంగాను

సరిపోడు, అయినా యథాశక్తి పోరాడి, చివరికి రావణుని చేతిలో ఓడిపోయి రెక్కలు ముక్కలై, ఈకలు చెల్లాచెదురై, వంటినిండా రేగిన రక్తపు తూట్లతో ముక్కుతూ, మూలుగుతూ, కొనప్రాణంతో పడి ఉంటాడు. ఆ స్థితిలో ఉన్న జటాయువును రామలక్ష్మణులు చూస్తారు. రాముడికి హృదయం ద్రవించి, 'జటాయువు పక్షి జాతికి చెందినవాడు గదా' అనైనా తలచకుండా తన స్వంత తండ్రి అయిన దశరథునికి కూడా చేయని ఉత్తర క్రియలు చేసి, ఆ జటాయువుకు ఉత్తమలోకాలను ప్రసాదింపచేస్తాడు. అటువంటి శ్రీరాముణ్ణే సేవిస్తున్నాను.

ఉ॥ *ఎవ్వరి కోసమై శబరి ఇంద్ర పురంబున కేగ కుండగన్*
*పువ్వులు, పండ్లు, తేనెలను పూజను సేయగ సిద్ధపర్చెనో,*
*ఎవ్వరి కిచ్చెనో ఫలము లెంగిలి యంచను గూడ లేక తాన్,*
*అవ్వనజాక్షుడౌ దశరథాత్మజు రాముని గొల్తు నెప్పుడున్* **16**

మతంగ మహాముని స్వర్గానికి పోతూ అంత వరకు తనకు అన్ని విధాలా సపర్యలు చేసి, సహకరించిన ఆటవిక స్త్రీ అయిన శబరిని కూడా తనతో రమ్మన్నాడు. కాని శ్రీరాముడు ఆ ప్రాంతానికి వస్తున్నాడని తెలిసి రాముణ్ణే కనులారా చూచిన తరువాతనే వెళ్ళవచ్చని ఆగిపోయింది శబరి. అంత ముసలి వయస్సులో ఉన్నా - రాముణ్ణే పూజించడానికి తోటలో పూసిన రకరకాల పూవులు, పండిన పళ్ళు,

తేనెలను అన్నీ ఏర్పాటు చేసుకుంది. మంచి పళ్ళనే ఇద్దామని అమాయకంగా ముందే వాటిని రుచి చూసి ఇచ్చిన భక్తురాలు శబరి. అలా ఆమె ఇచ్చిన పళ్ళను చాలా అప్యాయంగా తిని రాముడు ఆమెను సంతృప్తి పరచాడు. అటువంటి శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

శా॥ "నాతో సఖ్యము చేసి యుండిన తరిన్ లంకేశుడే వచ్చి నీ 17
సీతన్ నీకిక నిచ్చి మ్రొక్కునటులన్ చేయంగ నే జూడనే ?"
"నీతిన్ ధర్మము మాని నీ మఱదలిన్ చేకొన్న ఓ వాలి ! ఏ
రీతిన్ చేయుదు మైత్రినింక" అను నా శ్రీరామునిన్ గొల్చెదన్

రామ బాణం తగిలి వాలి నేల కూలాడు. వాలికి రాముడు చేసిన పని నచ్చలేదు. ప్రధానంగా మూడు ప్రశ్నలు రాముణ్ణి అడుగుతాడు. మొదటి ప్రశ్నగా - 'రామా నీవు చాలా తెలివి తక్కువ వాడివి. లౌక్యం కూడా తెలియదు. లేకపోతే రావణుడు ఎత్తుకెళ్ళిన సీత కోసం నీవు అర్భకుడైన మా సుగ్రీవునితో సఖ్యం చేశావు. సుగ్రీవునితో కాకుండా ముందుగా నా దగ్గరకు వచ్చి సఖ్యం చేసి వుంటే ఈ పాటికి ఆ రావణుడు నీ సీతను నీకు అప్పజెప్పి, నీ కాళ్ళకు మ్రొక్కేలాగా చేసివుండే వాడిని కదా!' అన్నాడు. అందుకు సమాధానంగా ఒక నీతి, ధర్మం అనేది పాటించకుండా తమ్ముణ్ణి బయటకు నెట్టి, నీ కూతురు లాంటి అతని భార్య అయిన రుమను చేరదీశావు. నీవు బాహుబల పరాక్రమములు గలవాడివి అయివుండ వచ్చు. రావణుడు నీ

చెప్పుచేతుల్లో వుండవచ్చు. కాని, నువ్వు నైతిక విలువలు లేనివాడవు. (పైగా వాలి తన తమ్ముని భార్యనే అపహరించినవాడు. అలాంటి వాలి పరాయి వాని భార్యను అపహరించిన రావణుని ఏ విధంగా సీతను రామునికి అప్పగించమని చెప్పగలడు ?) నీతో సఖ్యం చేస్తే నాకు వ్యక్తిగతంగా కలిసివస్తుంది గదా అని నైతిక విలువలు లేని నీతో పొత్తుకుదుర్చుకొనేవాణ్ణి కాదు. ఆ విధంగా చెయ్యడం కుటిల రాజకీయపుటెత్తు అవుతుందిగాని న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన పొత్తు గాదు. మా రఘు వంశస్థులకు కావలసినది న్యాయ ప్రవృత్తి, ధర్మప్రభోదముగాని లౌక్యము, చాకచక్యము, స్వార్థము కాదు. అని చెప్పాడు. అటువంటి శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

*మ॥ "నను ఈ చంపుట ధర్మమౌనె మనకున్ వైరమ్ము లేకుండగా ?"*
*"అనుజా ర్థాంగిని పొందగా గొనిన ఆ అన్నన్ వధింతున్, మహీ*
*జను లంకేశుడు దొంగిలింప నతనిన్ చంపంగ నే జూడనే"*
*అను నా రాముని ధర్మ విగ్రహమునే నర్చింతు నెల్లప్పుడున్* **18**

శ్రీరాముని బాణానికి నేల కూలిన వాలి వేసిన రెండవ ప్రశ్న ఇది. మనిద్దరి మధ్య శత్రుత్వం ఏమీలేదు గదా ! మరి నన్ను నువ్వెందుకు వధించావు? ఇలా చెయ్యటం ధర్మమేనా ? చెప్పు అన్నాడు వాలి శ్రీరామునితో. అందుకు శ్రీరాముడు " నీకూ నాకూ మధ్య వ్యక్తిగతముగా శత్రుత్వము లేదు. అదినిజమే! కాని

ప్రస్తుతము ఈ కిష్కింధా రాజ్యము గూడా మా రఘు వంశీయుల సామంత రాజ్యం క్రిందకు వస్తుంది. మా రాజు ప్రస్తుతము భరతుడు, నేను రాజప్రతినిధిని. మా రాజ్యంలో ఎక్కడైనా ధర్మవ్యతిరేకమైన పనులు జరిగితే ఆ అధర్మాన్ని నిర్మూలించి, ధర్మాన్ని పునరుద్ధ రించటం మా కర్తవ్యం. తమ్ముడు సుగ్రీవుడు బ్రతికుండగనే అతనిని ఏదో నెపంతో దేశ బహిష్కృతుణ్ణి చేసి, అతని భార్య రుమను పొందజూసిన నీవు - రేపు రుమ కన్న అందంగా ఎవరైనా ఉంటే ఒంటి కాలు మీద లేస్తావు. అంటే - నీ బలపరాక్రమాలు ఇక్కడ ఉన్న స్త్రీలను స్వంతం చేసుకొని అనుభవించటానికి పనికి వస్తాయి కాని సంరక్షించ టానికి పనికిరావు. నా భార్య సీతను ఎత్తుకొనిపోయిన రావణుని చంపటమే తగిన శిక్షగా నిర్ణయించాను. ఇంకొకరి భార్యకు ఇలానే జరిగినప్పుడు కూడా అలా జరగటానికి కారకుడైన వానిని చంపటమే తగిన శిక్ష అని నిర్ణయిస్తాను. తనకొక ధర్మము, పరాయి వారికొక ధర్మము అని ఉండదు. ఇది మా రఘువంశీయుల పరిపాలనా విధానం. అందుకే నిన్ను వధించాను." అని చెప్పిన రాముణ్ణి సేవిస్తున్నాను.

ఉ॥ " చాటుగ నిల్చి విల్లుగొని చంపుట ధర్మముగాను చెల్లునే ? "
"కూటమి కోసమంచు తన కూతురుగా నగు తమ్మునాలినే
కీటకమట్లు చేకొనిన - కిమ్మనకుండగ వాని చంపినన్
అంటవ ధర్మ పాపములనంచును చెప్పిన రాము గొల్చెదన్ 19

రాముని బాణానికి నేల కూలిన వాలి వేసిన మూడో ప్రశ్న ఇది ? "ఏమయ్యా రామా ! నువ్వేదో ధర్మమూర్తివని అంటారే ! మరి అలాంటిది చాటునుండి నా మీద బాణం వేశావు. అట్లా వెయ్యటం ఎంతవరకు ధర్మమంటావు ?" అన్నాడు వాలి శ్రీరామునితో. అందుకు శ్రీరాముడు "తమ్ముడు బ్రతికి ఉండగనే అతనిని ఏదో ఒక వంకతో దేశబహిష్కృతుణ్ణి చేసి, అతని భార్య రుమను పొందజూచిన నువ్వు ఇతర స్త్రీల విషయంలో మరింత బరితెగిస్తావు. ఈ ప్రాంతపు స్త్రీల పట్ల నీవు దుండగీడువి, ద్రోహివి, నేరస్థుడివి. నేరస్థుణ్ణి, దొంగను - చేతులు కట్టి కూడా దండించవచ్చును. ధర్మ బద్ధంగా యుద్ధం చేయాల్సిన పనిలేదు. (నేరస్థుడికి , హంతకునికి శిక్ష,మరణ శిక్ష అమలుపరిచేటప్పుడు ఈ సంగతి తెలుస్తుంది.) "అహింసా పరమో ధర్మః ధర్మహింసా తథైవచ" అంటే - అహింస ఉత్తమమైన ధర్మమే! అంతే కాదు! ధర్మం నిలబెట్టడం కోసం చేసే హింస గూడా పరమ ధర్మమే అవుతుందని ఈ శ్లోకపాద తాత్పర్యం). నిన్ను ఏ విధంగా చంపి ఈ ప్రాంతపు స్త్రీలకు రక్షణ చేకూర్చినా అది ధర్మ విరుద్ధము కాదు. అందుకే నిన్ను అలా చంపాను" అన్నాడు. ఇలా ధర్మసూక్ష్మాన్ని వివరించి, వాలికి సందేహ నివృత్తి చేసిన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను. (వాలి వధకు సంబంధించిన పూర్తి వివరణ కావాలంటే నేను వ్రాసిన కిష్కింధాకాండ చదువుకోండి)

శా॥ ఆ వాలిన్ వధియించి వానర సురాజ్యమ్మీయ సుగ్రీవుడున్
గ్రీవమ్మెత్తగ, తార వచ్చి కడు దుఃఖించంగ, నూహించి సు
గ్రీవానంతర రాజు నంగదునిగా కీర్తించి "సర్వజ్ఞు" గా
సేవల్ పొందిన రామ చంద్ర విభు శ్రీ సీతాపతిన్ గొల్చెదన్ 20

వాలిని చంపిన తరువాత రాముడు వానర రాజ్యానికి సుగ్రీవుని రాజుగా చేయగానే - సుగ్రీవుడు ఉబ్బిపోయి, ఇక వానర రాజ్యం తనదీ, తనవారిదీ అనుకున్నాడు. అదే సమయంలో తార వచ్చి దుఃఖిస్తుంది. వాస్తవానికి వాలి దుర్మార్గాన్ని అరికట్టటం కోసం శ్రీరాముడు వాలిని వధించాడు గాని వాలి సంతానానికిక రాజ్య పరిపాలన అవకాశం రాకుండా చేద్దామనే ఉద్దేశ్యం లేదు. అందుకనే సుగ్రీవుణ్ణి అప్పటికి రాజుగా చేసినా, తదనంతరం వాలి సుతుడైన అంగదునికే రాజ్యం సంక్రమించేటట్లు అంగదునికి యౌవరాజ్య పట్టాభిషేకం చేసి, సుగ్రీవుడు ముందు ముందు మరోలా ప్రవర్తించకుండా కట్టుదిట్టం చేస్తాడు. అందుకే రాముడు సర్వజ్ఞుడుగా కీర్తించబడతాడు. అటువంటి శ్రీరాముని నేను సేవిస్తున్నాను.

శా॥ "అన్నను వీడి వచ్చె మరి ఆప్తుడుగాడు విభీషణుండు, ఆ 21
పన్నుడు కానె దనెడు వాలి సహోదరు నట్టె జూచి నీ
వన్నది "నీవు మాత్రమను టౌచితి గాద" ని తోచునట్లుగా
చిన్నగ నవ్వి బుద్ధి నిడు శ్రీ రఘురాముని గొల్తునెప్పుడున్

విభీషణుడు శరణార్థియైవచ్చినపుడు అతనిని తనతో చేర్చుకోవచ్చునో కూడదో తెలుసుకుందామని వానర శ్రేష్ఠులందరినీ రాముడు అడుగుతాడు. అందరూ వారి వారి అభిప్రాయాలు చెప్తారు. అప్పుడు సుగ్రీవుడు - "స్వంత అన్నగారినే వదిలివచ్చిన ఈ విభీషణుడు పరాయివాళ్ళమైన మన పట్ల ఎలా ప్రవర్తిస్తాడో కాస్త దూరాలోచన చేసి నిర్ణయించడం మంచిది". అంటాడు. అప్పుడు "ఈ నువ్వు చెప్పిన మాటలు ఒక్క నువ్వు తప్ప మరి ఇక్కడ ఉన్న వాళ్లెవరు చెప్పినా సబబుగానే ఉంటుందేమోగాని నువ్వు చెబితే మాత్రం ఔచిత్యం కాదు" అనే అర్థం స్ఫురించేటట్లు సుగ్రీవుని కళ్లలోకి ఒక్క క్షణం చూసి చిన్నగా నవ్వుతాడు. (అంతేగా మరి! ఇంతకు పూర్వం సుగ్రీవుడు "మా స్వంత అన్నగారిని వధించడంలో నాకు సహాయం చెయ్యగలరా" అని కోరే కదా శ్రీరామునితో సఖ్యం చేసింది. అవతల రావణాసురుని పద్ధతులు నచ్చక, అక్కడ ఉండలేక, ఇమడలేక ధర్మం ఉన్న చోట ఉందామని విభీషణుడు ధర్మమూర్తి అయిన శ్రీరామునికి శరణాగతుడైనాడు. అలాంటప్పుడు స్వంత అన్నగారినే చంపించాలనుకునే సుగ్రీవుడలా అనటం ఔచిత్యమనిపించు కుంటుందా?) అటువంటి ధర్మమూర్తి అయిన శ్రీరాముణ్ణి సేవిస్తున్నాను.

ఉ॥ అన్నను చంపఁగోరు కపి నాప్తునిచేయుట కగ్నిసాక్షియున్!
అన్న గుణంబు నచ్చక భవాంఘ్రుల నంటిన వైరి తమ్మునిన్
వెన్నును తట్టి నిల్పి వెనువెంటనె నమ్మిచు, నెట్టి దేవతా
సన్నిధి, సాక్షి లేకయును -సఖ్యము చేసిన రాముని గొల్చెదన్ 22

సుగ్రీవునితో అగ్నిసాక్షిగాను, విభీషణునితో ఏ దేవతా సన్నిధిగాని, సాక్షి గాని లేకుండాను శ్రీరాముడు సఖ్యం చేశాడు. రెండు సఖ్యాల్లోను తేడా ఉంది. తన అన్నగారిని చంపడంలో సహాయం కోరిన సుగ్రీవునితో సఖ్యానికి ఒక సాక్ష్యం ఉండటం, అన్నగారి అధార్మిక ప్రవృత్తి నచ్చక, ధర్మమూర్తి అయిన రామునితో సఖ్యం కోసం కాకుండా శరణాగతుడై వచ్చిన విభూషణుని సఖ్యంలో ఏ సాక్ష్యం లేకపోవడం రాముని ధర్మ సూక్ష్మాన్ని, అవతలవారి స్వభావాన్ని తెలియజేస్తాయి. ఈ రీతిగా సఖ్యం చేసిన రాముణ్ణే నేను సేవిస్తున్నాను.

శా॥ "లంకన్నిచ్చితివా విభీషణునికిన్, లంకేశు డీనాడు దు 23
ష్పంకల్పమ్ము త్యజించి నీ శుభ పదాబ్జమ్ములన్ మ్రొక్కుచో"?
"జంకున్ లేక మరుత్సుతా! అతనికిన్ సాకేతమే నిత్తు, నీ
వింకన్ శంకలు మానుమా యనిన సీ తేశున్ గొల్తు నెల్లప్పుడున్

విభీషణుడు రాముని శరణు కోరగానే రాముడు విభీషణునికి

శరణమివ్వడమే కాకుండా అతనికి లంకారాజ్యాన్ని గూడా ధారాదత్తం చేస్తాడు. అప్పుడు హనుమంతుడు - లంకను విభీషణునికి ఇచ్చావు బాగానే ఉంది. మరి, "లంకేశ్వరుడైన రావణుడు జ్ఞాన బుద్ధితో ఆలోచించి, తను చేసిన పని తప్పని గ్రహించి, సీతను నీకు అప్పగించి, నిన్ను మ్రొక్కితే అప్పుడు ఏం చేస్తావు?" (తప్పిపోయింది విభీషణా! నీకు దత్తం చేసిన లంకను నీ అన్న రావణునికి ఇచ్చేసెయ్యి అంటావా! అని అర్థం) "అందుకు ఆ దుష్టబుద్ధి ఒక్కటీపోతే ఆ రావణుడు బంగారం లాంటివాడేగా ! అలా జరిగితే నేను నా అయోధ్యనే ఏలుకొమ్మని రావణుని కిస్తాను." అని చెప్పిన శ్రీరాముని సేవిస్తున్నాను. (అయోధ్య మీద మనకు మమకారం ఎక్కువుందేమోగాని శ్రీరాముని కలాంటి మమకారం లేదని గ్రహించాలి)

*ఉ॥ "ధరపై కూలెను రావణుండు పరకాంతా మోహ దుర్బుద్ధిచే* ***24***
*స్థిర భక్తుండును, శక్తిమంతుడు, మహాధీమంతుడా జ్ఞాని ! సో*
*దర భావమ్మున వాని జేరి గొనగా సద్భావ సందేశముల్*
*త్వరగా పొమ్మిక లక్ష్మణా !" అనిన భద్రాద్రీశునే గొల్చెదన్*

రాముని బ్రహ్మాస్త్రానికి రావణుడు హతుడై, నేల మీద పడ్డాడు. అప్పుడు "ఈ రావణుడు పరకాంతా వ్యామోహం చేత ఇలా ఇవాళ నేల మీద పతనమైపోయాడు. ఆ ఒక్క దుర్బుద్ధి తప్పించి అతనివి

అన్నీ గొప్ప గుణాలే! స్థిరమైన శివభక్తుడు, శక్తిమంతుడు, తెలివిగలవాడు, జ్ఞానీ గూడా !లక్ష్మణా ! కొన ప్రాణంతో ఉన్న అటువంటి రావణుని దగ్గరకు వెంటనే వెళ్లి తన జీవిత సందేశాన్ని తెలుసుకొనిరా !" అని చెప్పిన రాముణ్ని సేవిస్తున్నాను. (అప్పుడు రావణుడు "మీరు ధర్మ స్వరూపులు.మీకు నేను సందేశం ఇవ్వగలవాడినా! అయినా అడిగారు కాబట్టి నా జీవితానుభవ సందేశం చెప్తాను వినండి. "దుస్సంకల్పం వచ్చినపుడు - వెంటనే ఆచరణలో పెట్టకుండా తాత్కాలికంగా వాయిదా వేసి, ఆ పైన ఆలోచించి, ఆచరణలో పెట్టాలి. ఎందుకంటే - ఇలా నేను నా జీవితంలో చెయ్యలేకపోయాను. శూర్పణఖ వచ్చి దుర్బోధ చేసి, సీతాపహరాణా నికి నన్ను పురికొల్పింది. నేను ముందు వెనుకా ఆలోచించకుండా వెంటనే ఆ దుస్సంకల్పాన్ని ఆచరణలో పెట్టి ఈ రోజు ఇలా అయ్యాను. ఇంకో సంగతి. సత్సంకల్పం వచ్చినపుడు - వెంటనే ఆచరణలో పెట్టాలి. ఎందుకంటే ఇలా నేను నా జీవితంలో చెయ్యలేకపోయాను. నావాళ్లందరినీ యుద్ధంలో పోగొట్టున్నాను. ఎలా అలోచించినా భర్త లేకుండా చూసి వాని భార్యను అపహరించి తీసుకురావడం చాలా తప్పు పని అని నాకనిపించింది. ఐతే, దీనికి ప్రాయశ్చిత్తంగా సీతను తీసుకువెళ్లి రామునికి అప్పచెప్పితే బావుంటుంది గదా- అనే సత్సంకల్పం కలిగింది. కాని, దాన్ని వెంటనే ఆచరణలో పెట్టలేకపోయానుం. ఇంతవరంది నా కోసం

ప్రాణాలర్పించారు. ఈ ఒక్కరోజున నా ప్రయత్నం చివరిసారిగా చేసి ఇవాళ జయించని పక్షంలో రేపు సీతను అప్పగించవచ్చు అనే ఊహ వచ్చింది. ఏం లాభం ? ఇవాళే పతనమైపోయాను. అని రావణుడు చెప్పాడు.") ( ఇది వాల్మీకి రామాయణంలో లేనిది.)

ఉ॥ సీత పవిత్ర శీల యని చిత్తమునందు నెఱింగి యుండియున్
సీతయు నగ్ని దూక, ఘన చిత్తము తోడ స్థిరత్వ ప్రజ్ఞతో
నీతిని, జాతినిన్ ప్రజల నీమము నెంచుచు నిల్పినట్టి ఆ
సేతు హిమాచలైక పతి శ్రీ రఘురాముని నేను గొల్చెదన్ 25

రాముణ్ణి గుఱించి సీతకు, సీతను గుఱించి రామునికి బాగా తెలుసు. ఇద్దరూ ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్నవారే! ఇద్దరికీ ఒకరి మీాద ఒకరికి అనుమానాలు గూడా లేవు. లంకనుండి సీతను విడిపించి తీసుకు వచ్చిన తరువాత రాముడు సీతను చాలా రోజుల తర్వాత చూశాడు. అయినా వెంటనే సీత దగ్గరకు వెళ్ళలేదు. సీత అగ్నిహోత్రంలో దూకి తన పవిత్ర శీలాన్ని నిరూపించుకోడానికి నిర్ణయించుకొన్నా రాముడు వద్దనలేదు. సీత శీలం మీాద ఎంత నమ్మకం లేకపోతే రాముడలా ఊరుకుంటాడు ? ఎంత స్థిర ప్రజ్ఞత్వం ఉండాలి ? "పరాయివాడి పంచన ఉన్నప్పటికీ - ముందూ వెనకా ఆలోచించ కుండా సీత మీాద వ్యామోహం చంపుకోలేక రాముడు

ఏలుకున్నాడు." అనే అపవాదు గూడా రాకుండా సాక్షాత్తు అగ్నిహోత్రుడే సీత పవిత్ర శీలాన్ని గురించి తెలిపే సన్నివేశాన్ని అందరూ తిలకించేటట్లుగా అవకాశంకల్పించి, నిబ్బరంగా తాను ఊరుకున్నాడు. ఇంతటివాడు ఆ సీతం హావరాచలానికి ఒక్కడుంటాడేమో! అటువంటి శ్రీరాముని నేను సేవిస్తున్నాను.

*ఉ॥ యాగము భార్యలేక ఎవ్వరైనను చేయగరాదటంచు, స* **26**
*ద్యాగమ శాస్త్రవేత్తలన, నప్పుడు కానల సీత యుండగా*
*యాగము నాపరాదనుచు నాలిగ మంచిన స్వర్ణ సీతతో*
*యాగము చేసి "ఏక సతి" యంచును నిల్చిన రాము గొల్చెదన్*

శ్రీ రాముడు అశ్వమేధయాగం చేద్దామనుకుంటాడు. కాని, అప్పుడు సీత వాల్మీకి ఆశ్రమంలో ఉంటుంది. భార్యలేకుండా యాగాలు, యజ్ఞాలు, క్రతువులు చేయకూడదని ఆగమ శాస్త్రవిదులు అందరూ అంటారు. అప్పుడు తాను తలపెట్టిన యాగము ఆపకూడదని రాముడు తన ప్రక్కన బంగారు సీత విగ్రహాన్ని పెట్టుకుని అశ్వమేధయాగం చేస్తాడు. అంతేగాని యాగం ఆపనూలేదు, యాగం కోసం వేరొక స్త్రీని వివాహం చేసుకోనూ లేదు. అంతటి ఏకపత్నీ వ్రతుస్థుడైన శ్రీరాముణ్ణి నేను సేవిస్తున్నాను.

ఉ॥ తీయని గొంతుతో పసిడి తీగగ సాగెడి తీరుగాను, రా 27
మాయణమున్ కుశుండు, లవుడద్భుత రీతిని పాడుచుండగా
హాయి మరింత పొందగను, హాటక పీఠము వీడి, రాజుగా
స్థాయిని గూడ నెంచక, నటు సభ్యుల జేరిన రాము గొల్చెదన్

రాముని కొలువు కూటంలో కుశలవులు వాల్మీకి నేర్పిన రామాయణాన్ని గానం చేస్తున్నారు. సభలోని జనం ఆనందోత్సాహాలతో ఆ గానాన్ని వింటూ పరవశిస్తున్నారు. సింహాసనం మీద ఉన్న రాముడు తన హోదాను గూడా పట్టించుకోకుండా వేదిక దిగి, క్రిందకు వచ్చి, అతి నెమ్మదిగా సభ్యుల పంచన కూర్చుని, గానాన్ని విని, మైమరచి పోయాడు. అట్టి శ్రీరాముణ్ణి నేను సేవిస్తున్నాను.

--- శ్రీరామార్పణమస్తు ---